# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 36 | బుధవారం, 18 సెప్టెంబర్, 2024 | పేజీలు 05 | వేల రూ: 04/-


# గంగ ఒడికి గణనాథుడు!



హైదరాబాద్

- హైదరాబాద్‌లో మహా నిమజ్జనం ప్రశాంతం
- ఈసారి పూర్తిగా నీళ్లలో ఖైరతాబాద్ గణేశుడు
- 25 అడుగుల లోతు.. 35 అడుగుల వెడల్పుతో వారం రోజులుగా పూడిక తీయడంతోనే
- రూ.30.01 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ
- పలుచోట్ల రూ.10 లక్షలు దాటిన వేలం
- నిమజ్జనం తీరుపై పొన్నం ఏరియల్ వ్యూ
- ఎన్‌టీఆర్ మార్గ్‌కు సీఎం.. ఏర్పాట్ల పరిశీలన
- పారిశుధ్య కార్మికులు, క్రేన్ ఆపరేటర్లతో మాట
- నిమజ్జనంపై ప్రభుత్వ వ్యవస్థల పనితీరు భేష్..
- రేవంత్ పర్యవేక్షణ అభినందనీయం: రాజాసింగ్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 17 'గణేశ్ మహరాజ్ కీ జై'.. 'గణపతి బొప్పా మోరియా.. అగ్లే బరస్ తూ జల్దీ ఆ' అంటూ మేళతాళాలు, నృత్యాల మధ్య ఉప్పొంగిన భక్తిభావంతో కూడిన నినాదాలతో పెద్ద సంఖ్య లో భక్తులు గణనాథుడికి వీడ్కోలు పలికారు. మంగళవారం హైదరాబాద్‌లో మహా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. హుస్సేన్‌సాగర్, సరూర్‌నగర్, ఐడీఎల్ చెరువు సహా 73 చోట్ల నిమజ్జనం కోసం క్రేన్లు, ఇతర ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు అందుబాటులో ఉంచారు. గ్రేటర్ పరిధిలో 35 వేల మందితో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వర్షం లేకపోవడంతో భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయత్రలో పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్, ఎన్‌టీఆర్ మార్గ్ పరిసరాలు జనంతో కిక్కిరిసిపోయాయి. మహా నిమజ్జనంలో ప్రధాన ఆకర్షణ ఖైరతాబాద్ గణేషుడిదే! 70 అడుగుల శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతి మధ్యాహ్నం 1:40 గంటలకు హుస్సేన్‌సాగర్‌లో గంగమ్మ ఒడికి చేరాడు. ఉదయం 6:32 గంటలకు మొదలైన శోభాయాత్రలో వేలమంది భక్తులు పాల్గొన్నారు. 350 టన్నుల బాహుబలి క్రేన్‌తో 13 నిమిషాల్లోనే నిమజ్జన ప్రక్రియ పూర్తి చేశారు. మునుపైతే.. నిమజ్జనం చేశాక కూడా ఖైరతాబాద్ గణేషుడు నీళ్ల మీదే కనిపించేవాడు. అయితే వారం రోజులుగా 25 అడుగుల లోతు.. 35 అడుగుల వెడల్పుతో ప్రత్యేకంగా పూడిక తీయడంతో మహా గణపయ్య సంపూర్ణంగా గంగ ఒడికి చేరాడు! బాలాపూర్ గణపతి శోభాయాత్ర ఉదయం 11:20కి ప్రారంభమైంది.

## ఆర్మీ అధికారులమంటూ వాట్సాప్ కాల్

### అప్రమత్తంగా ఉండాలంటూ సజ్జనార్ ట్వీట్



ఆర్మీ అధికారులమంటూ వాట్సాప్ కాల్స్ వస్తున్నాయని, తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి ఫేక్ కాల్స్ ఎక్కువగా వస్తున్నాయని తెలంగాణ ఆర్‌టిసి ఎండి, విసి సజ్జనార్ అన్నారు. సైబర్ తరహా నేరాలపై సోషల్ మీడియాలో ప్రజలకు అవగాహన కల్పించే ఆయన, మరో కొత్త తరహా సైబర్ మోసం గురించి ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఇందులో ఆర్మీ అధికారులమంటూ వాట్సాప్ కాల్స్ వస్తున్నాయని, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## మధిరలో ప్రజా పాలన దినోత్సవాల్లో భట్టి విక్రమార్క

- భూమిలేని రైతు కూలీల అకౌంట్లలోకి రూ.12 వేలు జమ
- ఈ ఏడాది నుంచే ప్రారంభించనున్నట్లు భట్టి ప్రకటన



తెలంగాణ వాసులకు గుడ్ న్యూస్ వినిపించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా.. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఆర్థిక సాయం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచే.. అర్హులైన నిరుపేద రైతు కూలీల ఖాతాల్లో రూ.12 వేల రూపాయలు జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.






## ఇచ్చిన హామీలన్నీ అమలు

- ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్‌రెడ్డి
- ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు
- కలెక్టరేట్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

గద్వాల న్యూటౌన్, సెప్టెంబరు 17 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తోందని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడావ్యవహారాలు) ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసుల గౌరవ వందనం అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.


## తల్లిదండ్రులు పెట్టిన పేరు.. అతిశి మార్లేనా సింగ్.. మరి అతిశిగా ఎందుకు మార్చుకున్నారు?



ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రి కాబోతున్న అతిశి రాజకీయ ఎదుగుదల అత్యంత వేగంగా చోటుచేసుకున్నది. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన మనీశ్ సిసోడియాకు విద్యాశాఖ సలహాదారుగా ఉన్న అతిశి ఇప్పుడు రాష్ట్రానికే ముఖ్యమంత్రి కాబోతున్నారు. 43 ఏళ్ల వయసున్న అతిశి.. కేజ్రీవాల్ ప్రభుత్వంలో అత్యధిక శాఖలను నిర్వహించారు. గతంలో ఢిల్లీకి కాంగ్రెస్ తరపున షీలా దీక్షిత్, అనంతరం బీజేపీ తరఫున సుష్మా స్వరాజ్ ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వాస్తవానికి ఆమె తల్లిదండ్రులు ఆమెకు పెట్టిన పేరు అతిశి మార్లేన్ సింగ్. కానీ.. రాజకీయాల్లోకి వచ్చే ముందు ఆమె తన పేరును అతిశిగా మార్చుకున్నారు. దాని వెనుక ఆసక్తికర అంశాలు ఉన్నాయి.

## కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేను ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాను..

## పని చేసే ముఖ్యమంత్రిని




- తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన
- అమరవీరుల ఆశయాలు, నిబద్ధతను ప్రతి ఒక్కరూ పాటించాలి
- అమరుల త్యాగాన్ని పలుచన చేయరాదు
- ఇకపై రాష్ట్రంలో పాలన బాధ్యతాయుతంగా ఉంటుంది
- చెరువులు, నాలాలను కాపాడుకోకపోతే
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి

## స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన

# సీఎం చంద్రబాబు

- వరదల్లో నష్టపోయిన వారికి సీఎం చంద్రబాబు ఆర్థిక సాయం
- గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ప్రతి ఇంటికీ రూ.25 వేలు
- ఫస్ట్ ఫ్లోర్ ఆ పై ఇంటికి రూ.10 వేల ఆర్థిక సాయం
- వ్యాపారులు, ఎంఎస్ఎంఈలు, మత్స్యకారులు, పశునష్టం ఇలా అన్ని వర్గాలకూ ఆర్థిక సాయం



మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
బుధవారం, 18 సెప్టెంబర్, 2024

# కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన దొంగలు

**–లబోదిబో అంటున్న రైతులు**



భీమారం ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : భీమారం మండల కేంద్రం పక్కనుండి వెళ్లే వరద కాలువ కు బిగించుకున్న వ్యవసాయ 20 మోటర్ల కాపర్ వైర్ ను దొంగిలించుకుపోయారు ముఖ్యంగా దమ్మన్నపేట మన్నెగూడెం కల్లకుంట భీమారం గ్రామాల రైతులు వరద కాలువపై మోటర్లు బిగించుకొని వ్యవసాయానికి నీరు వాడుతూ ఉంటారు అట్టి మోటార్ల కాపర్ వైర్ ను దొంగలు కత్తిరించుకుని వెళ్లారు రైతులు ఉదయాన్నే పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి చూడగా వ్యూజులు తీసివేసి కాపర్ వైరును కత్తిరించుకుపోవడంతో రైతులు ఒక్కసారిగా షాక్ తిన్నారు ఇప్పుడు వరి ఈనే సమయంలో ఇలా జరగడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో కూడా ఇలాంటివి జరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని నాలుగు గ్రామాల రైతులు కోరుతున్నారు

# నీటి పర్యవేక్షణ దినోత్సవం.. చరిత్ర



2003లో అమెరికా యొక్క క్లీన్ వాటర్ ఫౌండేషన్ ప్రపంచ విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. నీటి వనరులను రక్షించడానికి 1972, అక్టోబరు 18న యునైటెడ్ స్టేట్స్ దేశంలో ప్రవేశపెట్టిన పరిశుభ్రత నీటి చట్టం వార్షికోత్సవానికి గుర్తుగా ఒక నెలరోజుల ముందుగా సెప్టెంబరు 18న ఈ దినోత్సవం జరపాలని నిర్ణయించారు. 2006లో ఈ కార్యక్రమ సమన్వయం నీటి పర్యావరణ సమాఖ్య, అంతర్జాతీయ నీటి సంఘాలకు, ఆ తరువాత 2015 జనవరిలో ఎర్త్ ఎకో ఇంటర్నేషనల్‌కు అప్పగించబడింది.

# నిమజ్జన వేళ ట్యాంక్ బండ్ జనసంద్రమైన వేళ



హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం కనుల పండుగగా సాగింది. వేలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసరాలు సందడిగా మారాయి ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలి రావడంతో కోలాహలం నెలకొంది. హుస్సేన్ సాగర్ లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు భారీగా ప్రజలు తరలివచ్చారు దీంతో ట్యాంక్ బండ్ ఎన్టీఆర్ మార్గ్ తెలుగు తల్లి ఫ్లైఓవర్ సచివాలయం ఐమాక్స్ మార్గాలు జనంతో కిక్కిరిసిపోయాయి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదు

**– సీపీఎం మండల కార్యదర్శి**




నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రను కొన్ని హిందుత్వ మతతత్వ శక్తులు వక్రీకరించి హిందూ ముస్లిం రాజులకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి, వివిధ రకాల మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజా సమాజాన్ని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు హెచ్చరించారు. మంగళవారం నిడమనూరు లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం పూర్వం నుండి తెలంగాణ ప్రాంతంలో దొరలు,భూస్వాములు, పెతందారులు, జాగిర్దారులు సామాన్య ప్రజానీకాన్ని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భంలో భూస్వాముల పెత్తందారుల నుండి , వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజల పక్షాన కమ్యూనిస్టుల నాయకత్వనా పోరాటం జరిగిందని వారన్నారు. సుమారు నాలుగున్నర సంవత్సరాల పాటు భూమి కోసం బుక్తి కోసం సాగిన పోరాటంలో అనేకమంది అమరవీరులు ప్రాణాలు అర్పించి ఉద్యమానికి ఊపిరి అందించారని, 4000 మంది అమరుల బలిదానంతో భూస్వాముల నుండి స్వాధీనం చేసుకున్న పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టుల నాయకత్వంలో పేదలకు పంపిణీ చేశారని వారు అన్నారు. దున్నేవాడికే భూమి అనే నినాదంతో రజాకార్లకు భూస్వాముల కు వ్యతిరేకంగా గ్రామాలలో గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేసుకొని ప్రజలను చైతన్యము చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైందని వారు తెలిపారు. నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన పేదల పక్షాన ప్రజల సమస్యల కొరకు నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని, అటువంటి మహోత్తరమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ పోరాట చరిత్రలో గుర్తించబడిందని, అటువంటి చరిత్ర భవిష్యత్తుకు తరాలకు స్ఫూర్తిదాయకమని, మహోత్తరమైన పోరాట చరిత్రను హిందుత్వ మతతత్వ శక్తులు వక్రీకరించి శునకానందం పొందుతున్నాయని,, తెలంగాణ సమాజం అటువంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కోదండ చరణ్ రాజు,కుంచెం శేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# విమోచన దినం పేరుతో తెలంగాణ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్షాలు

**– సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం**

**– 2029లో ఎర్రకోటపై ప్రధానిగా రాహుల్ గాంధీ జెండా ఎగురవేస్తారు**




కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : సెప్టెంబర్ 17 హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజులు పురస్కరించుకొని తెలంగాణ కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..1947 ఆగస్టు 15 న మన దేశానికి స్వాతంత్రం సిద్ధిస్తే, 1948 సెప్టెంబర్ 17న లో నిజాం పరిపాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం ద్వారా తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందని, కొంతమంది దీనిని విమోచన దినంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, నాటి భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలతో నిజాం ప్రభువు హైదరాబాద్ ను భారతదేశంలో విలీనం చేయడానికి అంగీకరించడం జరిగిందని,తదనంతరం కొన్నేళ్లపాటు నిజాం ప్రభు హైదరాబాద్ గవర్నర్గా కొనసాగడం జరిగింది కానీ నిజాం ప్రభువు వల్ల చాలా నష్టం జరిగిందని కల్పిత అవాస్త వాలతో కొన్ని పార్టీలు చరిత్రను వక్రీకరిస్తూ రాజకీయాలు చేస్తున్నారని, నిజాం ప్రభుత్వంలో సైన్యాధ్యక్షుడుగా ఉన్నటువంటి కాసిం రిజ్వీ అఘాయిత్యాలకు పాల్పడిన విషయంలో నిజం ప్రభువు తీవ్రంగా ఖండించడంతోపాటు పేద ప్రజలకు, కమ్యూనిస్టులకు అండగా నిలబడి పలు ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,సెప్టెంబర్ 17 వ రోజును నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినముగా ప్రకటించడం హర్షనీయం, ప్రజల మధ్య మతాల పేరుతో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపి పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు వారు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కోరుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీవెన ప్రకటించిన మేరకు 2029 లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని ప్రధానిగా రాహుల్ గాంధీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేయడం తథ్యమని సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మడుపు మోహన్, చర్ల పద్మ, ముస్తాక్ అహ్మద్, వెన్న రాజ మల్లయ్య, గడ్డం విలాస్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, లింగంపల్లి బాబు ,అహమ్మద్ అలీ, విక్టర్, సిరిపురం నాగప్రసాద్, ముల్కల ప్రవీణ్, రామిడి రాజిరెడ్డి, ముక్క భాస్కర్, కోడూరి రవీందర్ గౌడ్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజకుమార్, గంగుల దిలీప్, నూనె గోపాల్ రెడ్డి, రామిడి తిరుపతి, మాదాసు శ్రీనివాస్, హాజీ, పర్వత మల్లేశం , ముల్కల యోనా కవిత, మెతుకు కాంతయ్య, నెల్లి నరేష్ ,అంతగిరి వినయ్, పురండ్ల రమేష్, మాలోతు మహాలక్ష్మి, హసీనా ,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, లింగంపల్లి సత్యం, సరళ రతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి

**– ఇలాగే మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో బడిత పూజ కాయం**

**– ముల్కల ప్రవీణ్, టీపీసీసీ మాజీ ఆర్గనైజేషన్ సెక్రటరీ**

హుజురాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ,గడిచిన 10 సంవత్సరాల పాలనలో ఎన్ని హామీలు ఇచ్చారో వాటిలో ఎన్ని నెరవేర్చారో చెప్పాలని, స్థాయిని మించి మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి సర్పంచ్ గా పోటీ చేయని నీకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని, శాసనసభ్యుడుగా ఉన్న నీవు హుందాగా ఉండడం మరిచి వీధి రౌడీ లాగా రాయలేని భాషలో మాట్లాడుతున్నావని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలలో ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ వస్తుంది, బిఆర్ఎస్ పార్టీ లాగా హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ఉన్నందుకే బిఆర్ఎస్ పార్టీని శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బొంద పెట్టారు అది మర్చిపోకని,టిఆర్ఎస్ నేత కేసిఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఖజానాలను దోచుకుని, దాచుకొని ఖాళీ చిప్ప చేతికి ఇచ్చి వెళ్లారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రులతో ఖజానాను నింపడానికి ప్రయత్నిస్తూనే ఒక్కొక్క హామీని నెరవేర్చుకుం టూ వస్తున్నారని, కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవితల మెప్పు పొందడానికి వారి దృష్టిలో పడటానికి మాత్రమే రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్న నీకు కాంగ్రెస్ శ్రేణులతో త్వరలో బడిత పూజ తప్పదని హెచ్చరిస్తున్నామని, ఎన్నికల్లో ఓడిపోతే కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకుంటానని ప్రజలను బ్లాక్ మెయిల్, భయభ్రాంతులకు గురి చేసి గెలిచావని, నీది ఒక గెలుపేనా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి బాబు, కుంభాల రాజకుమార్ పాల్గొన్నారు.




# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

**– ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి**




నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ దేవరకొండ ఎమ్మార్వో ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ యాదగిరికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ....విద్యా రంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉందని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పెడ చవు నా పెడుతూ విద్యను విస్మరిస్తుందని అన్నారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనీ జిల్లా వ్యాప్తంగా నిర్వహించినటువంటి మోటార్ సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ దృష్టికి వచ్చినటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు అస్తవ్యస్తంగా మారాయని వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని గురుకులాల్లో సబ్జెక్టులు సరిపడా టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా సొంత భవనా లేక వానొస్తే వలవల గాలు వస్తే గలగల అన్నట్టు మాదిరిగా గురుకుల విద్యార్థుల పరిస్థితి నెలకొందని,రాష్ట్రంలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులకు ఇంతవరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల అకౌంట్ లో పడక తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని పెండింగ్లో ఉన్న ఎన్ని, ?8,932 వేల కోట్ల రూపాయలను విడుదల చేసి రాష్ట్రప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గా విద్యార్థులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జునైదు,శివకుమార్,నూతన్, సాయి అంజేశ్వర్,వికాస్,బన్నీ,ముజాహైకిర్ తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ శాంతి గ్రహీతల సమావేశానికి సందీప్ మఖ్తల

**– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా హాజరుకానున్న టీ కన్సల్ట్ చైర్మన్**

**– నిర్వాహకులకు లేఖ రాసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**– 3 రోజుల పాటు జరిగే సమావేశాల్లో పాల్గొననున్న సందీప్**

**– వచ్చే ఏడాది సమావేశాలు తెలంగాణలో జరిగేలా సందీప్ ప్రత్యేక మరియు ప్రొ ప్రసాద్ చొరవ**




హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : ప్రపంచ శాంతి కోసం నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల అభిప్రాయాలు పంచుకునే అత్యంత ప్రతిష్టాత్మక సదస్సులో టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ కుమార్ మఖ్తల పాల్గొననున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన హాజరుకా నున్నట్లు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యక్రమ నిర్వాహకులకు లేఖ రాశారు. అనివార్య కారణాల వల్ల తాను హాజరుకాలేకపోతున్నందున సందీప్ మఖ్తలను మరియు గాంధీ కింగ్ ఫౌండేషన్ అధ్యక్ష్యులు ప్రొఫెసర్ ప్రసాద్ తమ తరఫున పంపిస్తున్నట్లు వివరించారు ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకూ మెక్సికోలోని మాంటరీలో జరగనున్న సమావేశాల్లో ఈ మేరకు టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ మఖ్తల పాలుపంచుకోనున్నారు. ప్రపంచశాంతి కోసం కృషి చేసిన వారికి నోబెల్ శాంతి దక్కుతుందనే విషయం తెలిసిందే. ఈ గుర్తింపు సొంతం చేసుకున్న ప్రముఖుల యొక్క భావాలను పంచుకునేందుకు మరియు వారి ద్వారా మరిన్ని శాంతికాముక నిర్ణయాలు వెలువరించేందుకు నోబెల్ ప్లీస్ సమిట్ పర్మనెంట్ సెక్రటేరియట్ ప్రతి ఏటా నోబెల్ శాంతి గ్రహీతల సమావేశాలను నిర్వహిస్తుంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీతలతో పాటుగా వివిధ రంగాల్లో పేరొందిన వారిని, వివిధ ప్రభుత్వాలను ఈ సమావేశానికి ఆహ్వానిస్తుంటారు. తెలంగాణ రాష్ట్రానికి అందిన ఈ ఆహ్వానానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సందీప్ మఖ్తలను ప్రతిపాదిస్తూ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యక్రమ నిర్వాహకులకు లేఖ రాశారు. సందీప్ కుమార్ మఖ్తలతో పాటుగా గాంధీ కింగ్ ఫౌండేషన్ యొక్క చైర్మన్ ప్రొఫెసర్ గొల్లనపల్లి ప్రసాద్ కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. టీ కన్సల్ట్ హోదాలో సందీప్ మఖ్తల చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు సందీప్ మఖ్తలను ప్రతిష్టాత్మకమైన నోబెల్ శాంతి గ్రహీతల సమావేశానికి ప్రతిపాదించింది. అంతర్జాతీయంగా వివిధ అభివృద్ధి చెందుతున్న దేశాలకు టెక్నాలజీ మరియు టెక్నాలజీ ఆధారిత సేవలను టీ కన్సల్ట్ , డబ్ల్యూటీఐటీసీ లతో అందించడం ద్వారా చైర్మన్ సందీప్ మఖ్తల ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంతో పాటుగా శాంతి స్థాపనకు సైతం తన వంతు కృషి చేశారు. ఈ నేపథ్యంలో నోబెల్ పీస్ సమిట్‌లో సందీప్ మఖ్తల పాల్గొనడం ఇటు టెక్నాలజీ పరంగా అటు రాష్ట్ర ప్రాతినిధ్యం పరంగా కీలక మైలురాయిగా నిలవనుంది. కాగా, వచ్చే ఏడాది జరిగే నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించేందుకు సందీప్ మఖ్తల ఇప్పటికే నిర్వాహకులతో చర్చలు జరిపారు. భారతదేశం గాంధీ మహాత్ముడి పుట్టినిల్లు. ఆయన సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్న ఈ దేశంలో గ్లోబల్ పీస్ సమిట్ నిర్వహించాలి అని కోరారు. హైదరాబాద్‌లో నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల సమావేశం నిర్వహించినట్లైతే, హైదరాబాద్ మహానగర ఖ్యాతి మరోమారు విశ్వవ్యాప్తం కానున్న నేపథ్యంలో సందీప్ మఖ్తల ఈ మేరకు తన వంతు తీవ్ర కృషి చేస్తున్నారు. తాజాగా నోబెల్ శాంతి బహుమతి గ్రహీతల సమావేశానికి హాజరుకానుండటంపై సందీప్ మఖ్తల స్పందిస్తూ, టీ కన్సల్ట్ చైర్మన్ హోదాలో అంతర్జాతీయంగా వివిధ దేశాలలో విద్య, వ్యవసాయం, టెక్నాలజీ, ప్రజాపాలన, ఆరోగ్యం వంటి రంగాల్లో మేం సేవలను అందిస్తున్నాం. దీంతోపాటుగా టెక్నాలజీ మరియు టెక్నాలజీ ఆధారిత సేవలలో టీ కన్సల్ట్ ప్రత్యేకత కలిగి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంతో పాటుగా శాంతి స్థాపనకు తోడ్పడిన ప్రముఖులు పాల్గొనే నోబెల్ పీస్ సమిట్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున నన్ను ప్రతినిధిగా పంపించడం సంతోషకరంగా ఉంది. రాష్ట్ర ప్రతిష్టా పెరిగేలా నా వంతు కృషి చేస్తాను. వచ్చే ఏడాది ఈ సమావేశం హైదరాబాద్‌లో జరిగేలా శాయశక్తుల ప్రయత్నిస్తాను అని వెల్లడించారు.

# కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ పై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఫైర్

**– కుత్బుల్లాపూర్ గల్లీల్లో వివేక్ ను ఉరికిచ్చి కొడుతాం**

**– కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ( బిఆర్ఎస్ ) ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ పై రివర్స్ కౌంటర్ వేశారు మా సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడు నువ్వు టిడిపిలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి పిరాయించిన నీకు మా నాయకులపై మాట్లాడే అర్హత లేదు ఎన్నికల ముందు నువ్వు నాపై దాడి చేసినకానీ నాకు సంస్కారం ఉండి నీపై తిరిగి దాడి చేయలేదు రాష్ట్రంలో భద్రత గురించి నువ్వా మాట్లాడేది నీ భాష మార్చుకోకపోతే కుత్బుల్లాపూర్ లో తిరగనియ్యం కుత్బుల్లాపూర్ నియోజకవ ర్గం గాజులరామరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్.



# తెలంగాణకు నిజమైన స్వాతంత్రం వచ్చింది 1948 సెప్టెంబర్ 17న

**– వ్మోచు దినోత్త్సాన్ని చీదికారికంగా నిర్వహించ దజుఝ్మ కాంగ్రెగు ప్రభుత్వానిక్చ్చ;దు**

**– బిజెపి జ్లా చీద్యక్షుడు గంగాడి కృజ్ణారెడ్డి**



కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన అంతమై భారతదేశం మొత్తం స్వతంత్ర సంబరాలు జరుపుకుంటే, దేశం నడి మధ్యలో ఉన్న హైదరాబాద్ మాత్రం నిజాం పాలనలో ఉందని, హైదరాబాద్ సంస్థానం స్వేచ్ఛ వాయువు పీల్చుకోవడానికి ఏడాదికి పైగా సమయం పట్టిందని, తెలంగాణకు నిజమైన స్వాతంత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మంగళవారం బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు నిజమైన స్వాతంత్ర దినోత్సవమైన సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుకోలేని దౌర్భాగ్యస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఓవర్గా ఓటు బ్యాంకు, మెప్పుకోసం కాంగ్రెస్ ఆరాటపడు తున్నట్టు స్పష్టంగా కనబడుతుంద న్నారు. గతంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని బిఆర్ఎస్ మోసం చేస్తే, నేడు కాంగ్రెస్ కూడా అదే మోసం చేసి అదే పంథా లో నడుస్తుందన్నారు. ముఖ్యంగా తెలంగాణలో నిజాం, రజాకర్ల ఆగడాలను అరికట్టడానికి, వాళ్ల పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడానికి భారత సైన్యం యుద్ధమే చేసిందన్నారు. ఆనాడు ఒక్క మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జోక్యం చేసుకొని ఆపరేషన్ పోలో వంటి సైనిక చర్య చేపడితే రజాకర్లు తోక ముడిచారని , నిజాం సంస్థానాన్ని భారత ప్రభుత్వంలో విలీనం చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర చరిత్ర ప్రతి ఒక్కరూగ్రహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురి ప్రధాన రహదారి పక్కన చెట్ల మొక్కలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నాటారు . అనంతరం బిజెపి సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , జిల్లా, రాష్ట్ర ముఖ్య నేతలతో గంగాడి కృష్ణ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాను మెంబర్షిప్ లో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి బీజేపీ శ్రేణులంతా తగిన కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యురాలు బోడిగశోభ, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బంగారు రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, దండు కొమురయ్య, పుప్పాల రఘు , జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ , కార్పొరేటర్లు బండ సుమ రమణారెడ్డి, పెద్దపల్లి జితేందర్ అసెంబ్లీ కన్వీనర్లు దుబ్బాల శ్రీనివాస్ , గౌతమ్ రెడ్డి, ముత్యాల జగన్ రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, శశి, గాయత్రి, శ్రీనివాస్, లక్ష్మణ చారి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో గ్రీన్‌ఫీల్డ్ రహదారి

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. నగర అభివృద్ధిపై మరింత ఫోకస్ పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉండగా.. ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించతలపెట్టారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ ప్రాంతాల్లో ఈ ఫోర్త్‌సిటీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక ఈ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అక్కడ గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించాలని ప్రభుత్వం డిసైడ్ అయినట్లు తెలిసింది. ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీతో పాటుగా స్పోర్ట్స్ కాంప్లెక్స్, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలు, పరిశ్రమలు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ రహదారి ఏర్పాటుకు నిర్ణయించారు. భవిష్యత్ ప్రణాళికలు, ట్రాఫిక్ అవసరాలను అనుసరించి కొత్తగా రహదారుల అనుసంధానం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసకుంది. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు నుంచి శ్రీశైలం నేషనల్ హైవే వరకు 40 కి.మీ పొడవునా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్–13 రావిర్యాల నుంచి కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వరకు మొత్తం 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించనున్నట్లు తెలిసింది. భవిష్యత్తులో మీర్‌ఖాన్‌పేట నుంచి రీజనల్ రింగ్ రోడ్ (%===%) వరకు ఈ రహదారిని అనుసంధానించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మహేశ్వరం, కందుకూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లోని 21 గ్రామాల గుండా ఈ రహదారిని నిర్మించనున్నారు. గ్రీన్‌ఫీల్డ్ రహదారికి సంబంధించి హెచ్ఎండీఏ (%నవీణూా%) ఇప్పటికే రోడ్ ఎలైన్‌మెంట్‌ను కూడా రూపొందించింది. రేవంత్ సర్కార్ ఆమోదం రాగానే ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిసింది.



# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతిసినా సిఎం రేవంత్ రెడ్డి

**– తెలంగాణ తల్లి విగ్రహ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సిగ్గుచేటు**

**– ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు**

**– కెసిఆర్ కేటీఆర్ విమర్శించడమే రేవంత్ రెడ్డి పని**

**– మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



గోదావరిఖని ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 : తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం క్యాబినెట్ తీర్మానం చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కించపరిచారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళ వారం గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంతో కానీ తెలంగాణ ప్రజలతో కానీ ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహా న్ని సచివాలయం ఎదుట ఎర్పాటు చేయడం తెలంగాణ ప్రజల మనోబావాలను దెబ్బతీయడమే అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం తెలంగాణ చరిత్ర సీఎం రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. తెలంగాణ సచివాలయాన్ని కెసిఆర్ ఎంత బ్రహ్మాండంగా నిర్మాణం చేశారని సచివాలయం ఎదుట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా సచివాల యం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం నాటి క్యాబినెట్ తీర్మానం చేసిందని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం తీర్మానం చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరిచారన్నారు. కెసిఆర్ కేటీఆర్ ను విమర్శించడం బూతులు తిట్టడం రేవంత్ రెడ్డి పని అని సిఎం విధి రౌడీలా గల్లి లీడర్ లగా ప్రవర్తిస్తున్నరని విమర్శించారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని విమర్శిం చారు. గతంలో సోనియాగాంధీని తెలంగాణ బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టాడు ఇప్పుడు వాటిని కప్పిపుచ్చుకోవడానికి రాజీవ్ విగ్రహం పెట్టాడన్నారు.పదేళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలను గౌరవించాలని లా అండ్ ఆర్డర్, అభివృద్ధి రైతు సంక్షేమం కొరకు పెద్దపీట వేశారన్నారు. తొమ్మిది నెలలుగా ఇచ్చిన మాటలు, ఇచ్చిన హామీలు నిల బెట్టుకోవడం రేవంత్ సర్కార్ విఫలం అయ్యిందని అన్నారు. కేవలం కెసిఆర్, కేటీఆర్ లను అన్న తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అన్నారు. చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి ఆయన డైరెక్షన్లో పనిచేస్తున్నాడని చెప్పారు తెలంగాణ ఉద్యమ నేపథ్యం తెలంగాణ చరిత్ర జీవన స్థితిగతులు రేవంత్ రెడ్డికి తెలియని తెలంగాణ వ్యతిరేకి అయిన రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మరో మారు తెలంగాణ వ్యతిరేకిగా నిలిచారన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడానికి తాము వ్యతిరేకం కాదని తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం ఎంపిక చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్న గణేష్ నిమజ్జనం

**– నిమజ్జన సరళిని క్షేత్రస్థాయిలో బైక్ పై వెళ్తూ పరిశీలించిన జిల్లా ఎస్పీ**





జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 17 :
జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24 గంటలు పని చేస్తూ భద్రత పరంగా పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణా ళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.నిమజ్జన ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ క్షేత్రస్థాయిలో బైక్ పై నిమజ్జన ప్రదేశా లను మరియు ముఖ్యమైన ప్రదేశాలను పికెట్స్ ను పరిశీలిం చి అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎస్పీ వెంట రఘు చందర్ ,రవీంద్ర కుమార్, రంగా రెడ్డి, ఇన్స్పెక్టర్ లు , ఇతర శాఖల అధికారులు తదితర పాల్గొన్నారు.

# 85 శాతం మంది ఉద్యోగులు అతిగా పని చేస్తున్నట్లు భావిస్తున్నారు



ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్‌లో నెలకొన్న సమస్యపై మాట్లాడారు ఆ సంస్థ సీఈఓ సీఈఓ సత్య నాదెళ్ల. మైక్రోసాఫ్ట్ ఉత్పాదకత సమస్యలతో పెనుగులాడుతోందని వ్యాఖ్యానించారు. లింక్డిన్ సహ వ్యవస్థాపకుడు రీడ్ హాఫ్మన్‌తో ముచ్చటించిన ఆయన మేనేజర్లు, ఉద్యోగులు అందించిన నివేదికపై మాట్లాడారు. కొవిడ్ మహమ్మారి విజృంభణ తర్వాత పని ప్రదేశాల్లో ఉన్న విధివిధానాలు, రిమోట్ వర్క్ సవాళ్లతో ఉత్పాదక సమస్యలు వెంటాడుతున్నాయని సత్య నాదెళ్ల వెల్లడించారు. “ 85 శాతం మంది ఉద్యోగులు సరిగా పనిచేయడం లేదని మేనేజర్లు భావిస్తున్నారు. ఆ సమయంలో 85శాతం మంది ఉ ద్యోగులు తాము ఎక్కువగా కష్టపడినట్లు చెబుతున్నారు. ఇలాంటి డేటా మా వద్దకు వచ్చింది. దీంతో ఒకే విషయాన్ని ఇరు కోణాల్లో ఎలా చూడాలనే విషయంపై చర్చిస్తున్నాం. వీరి నుంచి వచ్చిన డేటాను ఉపయోగించి ఈ సమస్యపై దృష్టిసారిస్తాం” అని నాదెళ్ల అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఓ మార్గం ఉ ందన్నారు. లక్ష్యాలను ఎలా నిర్వర్తించాలన్న విషయాన్ని లీడర్లు అర్థం చేసుకోవాలన్నారు. “నాయకులుగా ఉంటూ లక్ష్యాన్ని చేరుకొనేందుకు పాటించాల్సిన విధివిధానాల గురించి మనం అర్థం చేసుకోవాలి. దానికి సంబంధించిన వివరాలను తెలియజేయాలి. వాటిని అమలుచేసి చూడాలి. ఒకవేళ అమలుచేస్తున్న విధానాలు వ్యర్థం అనుకుంటే కొత్త నియమాలు తీసుకురావాలి” అని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఇండస్ట్రీ లీడర్లకు సూచించారు. ప్రస్తుత ప్రపంచానికి ఉన్నతమైన నాయకులు, శక్తిమంతమైన లీడర్ల అవసరం ఉందని తాను భావిస్తున్నట్లు నాదెళ్ల తెలిపారు. ఎలాంటి పరిస్థితిలోనైనా స్పష్టతతో ముందుకెళ్లి సమస్యలను పరిష్కరించగల నాయకులు కావాలన్నారు.

# అంకుర వ్యవస్థలన్నీ ఒక గొడుగు కిందకు

స్టార్టప్ ఇండియాకు చెందిన అన్ని కార్యకలాపాలు, వ్యవస్థలను ఒక గొడుగు కిందకు తీసుకురానున్నారు.ఇందు కోసం కంపెనీల చట్టంలోని సెక్షన్–8 కింద ఒక లాభాపేక్ష లేని సంస్థ (నాన్ ఫర్ ప్రాఫిట్ కంపెనీ)ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వాణిజ్య మంత్రి పీయూశ్ గోయెల్ సోమవారమిక్కడ తెలిపారు. పెట్టుబడుల ప్రోత్సాహకానికి జాతీయ వ్యవస్థగా పనిచేస్తున్న ఇన్వెస్ట్ ఇండియా తరహాలోనే ఈ సంస్థ ఉంటుందని ఆయన తెలిపారు. ‘ప్రస్తుతం స్టార్టప్ ఇండియా కూడా ఇన్వెస్ట్ ఇండియాలోనే ఉంది. స్టార్టప్ ఇండియా మరింత శక్తిమంత వ్యవస్థగా, సొంతంగా ఎదగాల్సిన అవసరం ఉంద’ని గోయెల్ అన్నారు. ఈ కంపెనీ కార్యకాపాల్లో సిడ్బి చురుగ్గా పాలుపంచుకుంటుందనీ తెలిపారు. అంకురాలకే ఈ కంపెనీ సొంతమని.. వృత్తిపరంగా దీనిని అవే నిర్వహిస్తాయని తెలిపారు. సొంతంగా సాంకేతికతను అభివృద్ధి చేసుకుని, వ్యాపార రహస్యాలు బయటకు వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా వాటిదేనని అన్నారు.

# అప్రమత్తంగా సూచీలు.. లాభాలతో ప్రారంభమై, స్వల్ప నష్టాల్లోకి..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు సవరించే అవకాశం ఉందన్న అంచనాలతో మార్కెట్లు అప్రమత్తత పాటిస్తున్నాయి. 9:15 గంటల సమయంలో స్వల్ప లాభంతో మొదలైన సూచీలు ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 53.82 పాయింట్లు కుంగి 82,934 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 8 పాయింట్లు తగ్గి 25,375 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.84 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, టీసీఎస్, మారుతీ సుజుకీ, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎంఅండ్ఎం, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. హెచ్‌యూఎల్, నెస్లే, ఏషియన్ పెయింట్స్, ఎన్‌టీపీసీ, భారతీ ఎయిర్‌టెల్, టైటన్, ఎల్‌అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్, కొటక్‌బ్యాంక్, ఐటీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిలయన్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.10 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,606.60 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు సోమవారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా–పసిఫిక్ సూచీలు మిశ్రమంగా ఉన్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.1,653 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. అదే సమయంలో దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.754 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

# గంగ ఒడికి గణనాథుడు!

ఈ గణపతిని ట్యాంక్‌బండ్ నుంచి సాయంత్రం 4:10 గంటలకు నిమజ్జనం చేశారు. మహా నిమజ్జనానికి మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ జితేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలు ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. బాలాపూర్ లడ్డూ వేలం మరోసారి ఆసక్తిగా సాగింది. నిరుడు వేలంలో రూ.27 లక్షలు పలికిన లడ్డూ ఈసారి రూ.30.1 లక్షలు పలికింది. పలుచోట్ల లడ్డూలు రూ.10 లక్షలు దాటాయి. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేటలో వీరాంజనేయభక్త సమాజం ఏర్పాటుచేసిన లడ్డూ రూ.11.50లక్షలు, అత్తాపూర్ పోచమ్మ దేవాలయం న్యూస్టార్ భక్త సమాజం లడ్డూ రూ.11.10 లక్షలు, ఉప్పర్‌పల్లి వీరాంజనేయస్వామి ఆలయం వద్ద రూ.10 లక్షలు, ఖానాపూర్‌లో రూ.9.52 లక్షలు, బాలాజీనగర్ డివిజన్‌లోని సేవాలాల్‌నగర్‌లో లడ్డూ రూ.9.02 లక్షలు పలికింది. మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిశాయి. అయితే రద్దీని క్రమబద్ధీకరించడానికి ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లు 10 నిమిషాలకోసారి మూస్తూ తెరిచారు. దీనిపై ప్రయాణికుల నుంచి ఆగ్రహం వ్యక్తమైంది. ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ఎన్టీఆర్ మార్గ్‌లో నిమజ్జన ఏర్పాట్లను సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. నిమజ్జన సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ పారిశుధ్య కార్మికులు, క్రేన్ ఆపరేటర్లతో ముచ్చటించారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విశ్రాంతి కోసం ఏర్పాట్లు చేయాలని క్రేన్ ఆపరేటర్లు కోరగా.. ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. కాగా, నిమజ్జనం కోసం ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశంసించారు. గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా రేవంత్ రెడ్డి.. ఎన్టీఆర్ మార్గ్‌లో ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారని ప్రశంసించారు.

# మధిరలో ప్రజా పాలన దినోత్సవాల్లో భట్టి విక్రమార్క

మంగళవారం (సెప్టెంబర్ 17న) రోజున మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచలో పర్యటించిన భట్టి విక్రమార్క. దళితబంధు లబ్ధిదారులకు చెక్కులు అందించారు. రెండో విడతలో భాగంగా.. 847 కుటుంబాలకు 15 కోట్ల 54 లక్షల 32,620 రూపాయలకు సంబంధించిన మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీపి కబురు వినిపించారు. నిరంకుశ రాచరిక పరిపాలన నుంచి తెలంగాణ విముక్తి పొందినందు వల్లే.. సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించినట్టు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ ప్రకటనను వ్యతిరేకించిన వాళ్లంతా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టేనని చెప్పుకొచ్చారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ.. సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా స్వాగతిస్తారని తెలిపారు. మరోవైపు.. త్వరలోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికే భద్రాచలంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్టుగా గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ.6 లక్షలు, ఇతర లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సర్కారు అందించనుందని భట్టి విక్రమార్క తెలిపారు. మధిర నియోజకవర్గం సిరిపురంలో సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్టుగా భట్టి విక్రమార్క ప్రకటించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేసేలా ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు.. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు బ్యాంకుల ద్వారా సర్కారే రుణాలు ఇప్పించనుందని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన ఆసుపత్రి మందుల బిల్లులు, కళ్యాణ లక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మికుల గౌరవ వేతనం, హాస్టల్ మెస్ బిల్లుల బకాయిలన్నింటినీ ప్రజా ప్రభుత్వం క్లియర్ చేసిందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకునేలా.. పనిచేస్తున్నానని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం అంకితభావంతో పనిచేస్తున్నట్టు వివరించారు. తెలంగాణ ప్రజల అవసరాలను తీర్చేందుకు.. సంపద సృష్టించడం.. అలా సృష్టించిన సంపదను పంచడం కోసమే పని చేయనున్నట్టు భట్టి విక్రమార్క వివరించారు.

# స్పెషల్ ప్యాకేజీ ప్రకటించిన సీఎం చంద్రబాబు

విజయవాడ వరదలలో నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన... బాధితులకు అందించే ఆర్థిక సాయం వివరాలు ప్రకటించారు. విజయవాడ వరదల్లో గ్రౌండ్ ఫ్లోర్ లో మునిగిపోయిన ప్రతి ఇంటికీ ఏపీ ప్రభుత్వం రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తుందని ప్రకటించారు. ఫస్ట్ ఫ్లోర్ ఆ పైన ఉన్న ప్రతి ఇంటికి రూ.10 వేల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. విజయవాడ కాకుండా, వరదల వల్ల ఇతర ప్రాంతాల్లో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.10 వేలు ఇస్తామన్నారు. గతంలో కేవలం రూ.2 వేలు మాత్రమే ఇచ్చేవారు, ఇప్పుడు దాన్ని రూ.10 వేలకు పెంచుతున్నామన్నారు.
"విజయవాడ వరదల్లో నష్టపోయిన చిరు వ్యాపారులకు, చిన్న చిన్న షాపులు ఉండే వారికి రూ.25 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఇల్లు మునిగిపోతే ఇంటికి ఇస్తాం, షాపుకి ఇస్తాం. రెండిటికీ ఇస్తాం. ఎంఎస్ఎంఈలకు మూడు క్యాటగిరీలుగా ఆర్థిక సాయం చేస్తాం. టర్న్ ఓవర్ రూ.40 లక్షల లోపు ఉంటే రూ.50 వేలు, రూ.40 లక్షల నుంచి రూ.1.5 కోట్ల టర్న్ ఓవర్ ఉంటే రూ.లక్ష, రూ.1.5 కోట్ల టర్న్ ఓవర్ పైబడి ఉంటే, రూ.1.5 లక్షలు ఇస్తాం. వరదల్లో నష్టపోయిన 2 వీలర్స్ కి రూ.3 వేలు, ఆటోలకి రూ.10 వేలు ఇస్తాం, తోపుడు బళ్లు ఎంత రేటు అయినా కొత్తవి కొనిస్తాం. వరదల్లో నష్టపోయిన ప్రతి చేనేత కార్మికులకి రూ.25 వేలు అందిస్తాం"- సీఎం చంద్రబాబు వరదల్లో నష్టపోయిన మత్స్యకారులని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫిషింగ్ బోట్, నెట్ పాక్షికంగా దెబ్బ తింటే రూ.9 వేలు, పూర్తిగా డ్యామేజ్ అయితే రూ.20 వేలు సాయం అందిస్తామన్నారు. పశునష్టం జరిగిన వారిని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఒక్కో కోడికి రూ.100, పశువులకు రూ.50 వేలు, ఎద్దులకు రూ.40 వేలు. దూడలకు రూ.25 వేలు, గొర్రెలకు రూ.7500 అందిస్తామన్నారు. షెడ్డు ధ్వంసమైతే రూ.5 వేలు, ఎడ్ల బండ్లు కోల్పోయిన వారికి కొత్తవి అందజేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వరదల్లో నష్టపోయిన రైతులకు సీఎం చంద్రబాబు ఆర్థిక సాయం ప్రకటించారు. హెక్టార్ వరికి రూ.25 వేలు, ఎకరాకు రూ.10 వేలు, హెక్టార్ పత్తికి రూ.25 వేలు, వేరుశనగకు రూ.25 వేలు, హెక్టార్ చెరకు రూ.25 వేలు, హెక్టార్ పొగాకుకు రూ.15 వేలు, హెక్టార్ మొక్కజొన్న, రాగికి రూ.15 వేలు ఆర్థికసాయం ఇస్తామన్నారు. హెక్టార్ సోయాబీన్, పొద్దుతిరుగుడుకు రూ.15 వేలు, జనపనార, కొర్రలు, సామలకు రూ.15 వేలు, పసుపు, అరటికి రూ.35 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామన్నారు. కూరగాయలకు రూ.25 వేలు, మిరపకు రూ.35 వేలు, బొప్పాయికి రూ.25 వేలు, టమాటాకు రూ.25 వేలు, జామకు రూ.35 వేలు, పూలకు రూ.25 వేలు సాయం అందిస్తామన్నారు. అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తే సహించమని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి వరదల్లో మునిగిపోతుందని వైసీపీ విష ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. చెన్నై, ముంబయితో పాటు చాలా నగరాల్లో వరదలు వచ్చాయని, వాటిని మార్చేశారా? అని ప్రశ్నించారు. బెంగళూరు, ముంబయి, హైదరాబాద్ ను కూడా మార్చేయి అంటూ వైఎస్ జగన్ పై విమర్శలు చేశారు. రాజకీయాల కోసం తిన్నింటి వాసాలు లెక్క పెడతారా? రాష్ట్రంలో విషం కక్కుతారా? అని ఫైర్ అయ్యారు. 5 ఏళ్లు విశాఖ స్టీల్ ప్లాంట్ పై మాట్లాడని వాళ్లు, ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే దానికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడేది టీడీపీనే అన్నారు.

## కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేను ఫాంహౌస్

# ముఖ్యమంత్రిని కాను.. పని చేసే ముఖ్యమంత్రిని

కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి తాను ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదని, పని చేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్‌పార్క్ వద్ద అమరవీరులకు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగాలు చేసిన వారిని ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలు, నిబద్ధతను ప్రతి ఒక్కరూ పాటించాలని సిఎం ఈ సందర్భంగా సూచించారు. నాలుగు కోట్ల రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను సిఎం ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ప్రజాపాలన వేడుకలను నిర్వహించగా పలు జిల్లాలో పలువురు మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు, శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్, పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ జిల్లాలో పాల్గొన్నారు. పదేళ్లు తెలంగాణ నియంత పాలనలో కొనసాగింది ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన ప్రజాపాలనా దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, స్వప్రయోజనాల కోసం అమరుల త్యాగాన్ని పలుచన చేయరాదని, అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టడం స్వార్థమే అవుతుందని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లు తెలంగాణ నియంత పాలనలో కొనసాగిందని, కానీ, ఇకపై రాష్ట్రంలో పాలన బాధ్యతాయుతంగా ఉంటుందని సిఎం రేవంత్ భరోసా ఇచ్చారు. అలాగే తెలంగాణ స్వరూపం బిగించిన పిడికిలి మాదిరి ఉంటుందని, పిడికిలి పోరాటానికి స్వరూపమని సిఎం రేవంత్ అన్నారు. తెలంగాణలో ఐదువేళ్ల లాంటి కులాలు, జాతులు, మతాలు కలిసి ఉంటాయన్న సందేశం ఈ గుర్తు మనందరికీ ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. 'బిగించిన పిడికిలి కొండలనైనా పిండి చేయగలదు' బిగించిన పిడికిలి కొండలనైనా పిండి చేయగలదని, ఐక్యంగా, సమైక్యంగా ఉండే తెలంగాణకు ఆ పిడికిలికి ఉన్నంత శక్తి ఉందని సిఎం రేవంత్ అన్నారు. ఇది 4 కోట్ల ప్రజల పిడికిలి అని, ఇది ఎప్పటికీ ఇలాగే ఉండాలని, పెత్తందార్లపై, నియంతలపై పోరాటానికి ఇది సంకేతంగా ఉండాలని ఆయన సూచించారు. 10 ఏళ్లలో నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని, ఆ బానిస సంకెళ్లను తెంచడానికి స్ఫూర్తి ఈ సెప్టెంబర్ 17వ తేదీ అని ఆయన అన్నారు. తాను పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే తెలంగాణను నియంత పాలన నుంచి విముక్తి కల్పిస్తామని ప్రజలకు చెప్పామని ఆయన తెలిపారు. గజ్వేల్ గడ్డపై 2021, సెప్టెంబర్ 17వ తేదీన దళిత, గిరిజన ఆత్మగౌరవ దండోరా మోగించామని సిఎం రేవంత్ తెలిపారు. 2022, డిసెంబర్ 3వ తేదీన తెలంగాణకు స్వేచ్ఛను ప్రసాదించాం. తమకు స్ఫూర్తి నాటి సాయుధ పోరాటమేనని, తమ ఆలోచన, మా ఆచరణ ప్రతిదీ ప్రజా కోణమేనని, అందుకే ఈ శుభ దినాన్ని ప్రజా పాలనా దినోత్సవంగా అధికారికంగా ప్రకటిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అక్షర యోధులు ఒకవైపు, సాయుధ యోధులు మరోవైపు%౹ %తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంతృత్వానికి పెత్తందారీతనానికి వ్యతిరేకంగా అక్షర యోధులు ఒకవైపు, సాయుధ యోధులు మరోవైపు పోరాడి నిరంకుశ రాచరికాన్ని, హైదరాబాద్ రాజును ముట్టడించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948, సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అయితే ఈ పోరాటం ఒక ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదని, ఒక జాతి తన స్వేచ్ఛ కోసం ఆత్మ గౌరవం కోసం రాచరిక పోకడలపై చేసిన తిరుగుబాటు అని ఆయన పేర్కొన్నారు.  తెలంగాణ అంటే త్యాగమని, నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని, నిస్వార్థంగా తమ జీవితాలను ఫణంగా పెట్టి సర్వం కోల్పోయినా వెనుకంజ వేయని ఆ మహానీయుల త్యాగాల ఫలితమే తెలంగాణ అని సిఎం వ్యాఖ్యానించారు. ఇది తెలంగాణలో అత్యంత కీలకమైన రోజని, అయితే దీనిపై అనేకమంది భిన్నాభిప్రాయాలు ప్రకటిస్తున్నారని, కొందరు విలీన దినోత్సవమని, కొందరు విమోచన దినోత్సవమని సంభోదిస్తున్నారని, కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి సెప్టెంబర్ 17ను ప్రజాపాలనా దినోత్సవంగా జరుపుకోవాలని తమ ప్రభుత్వం నిర్ణయిందని ఆయన వెల్లడించారు. నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసి ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికిన రోజని, ఇది ప్రజల విజయమని, అలాంటిది ఇందులో రాజకీయాలకు తావు ఉండకూడదని ఆయన అన్నారు. రూ.18 వేల కోట్లు%౹%. 22 లక్షల మంది రైతుల ఖాతాల్లో మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగిస్తే గత పాలకులు పదేళ్ల కాలంలో కేవలం లక్ష రూపాయల వరకు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని సిఎం రేవంత్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆరు నెలల్లో సుమారు రూ.18 వేల కోట్లను 22 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేశామన్నారు. అక్కడక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్నా, ఆ సమస్యను అధిగమించి ప్రతి ఒక్క అర్హుడిని రుణ విముక్తులను చేస్తామన్నారు. కేంద్రం నుంచి హక్కుగా రావాల్సిన ప్రతి పైసా తెచ్చుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నామని, భేషజాలకు పోకుండా స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణల వ్యూహాత్మక ప్రయత్నంలో భాగంగా రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఫ్యూచర్ స్టేట్ బ్రాండ్‌గా చేస్తున్నట్లు సిఎం రేవంత్ వివరించారు. మూసీ సుందరీకరణ కేవలం పర్యాటక ఆకర్షణ మాత్రమే కాదని, వేలమంది చిరు, మధ్య తరగతి వ్యాపారులకు ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నట్లు సిఎం తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా ఆగదు పేదలను ముందు పెట్టి హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చేందుకు భూ మాఫియా ప్రయత్నిస్తోందని ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆగేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఒకప్పుడు లేక్ సిటీగా పేరు పొందిన హైదరాబాద్ ఫ్లడ్స్ సిటీగా దిగజారిపోవడానికి కారణం గత పదేళ్ల పాలకుల పాపమేనని సిఎం ధ్వజమెత్తారు. హైదరాబాద్ భవిష్యత్‌కు గ్యారంటీ ఇచ్చే హైడ్రాకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. చెరువులు, నాలాలు కాపాడుకోకపోతే భవిష్యత్ తరాలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని సిఎం రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కేరళ వంటి ప్రకృతి విలయ తాండవం హైదరాబాద్‌కు రావద్దన్నారు. హైడ్రా వెనుక రాజకీయ కోణం, స్వార్థం లేదన్నారు. అదో పవిత్రమైన కార్యమని, ప్రకృతిని కాపాడుకునే యజ్ఞమని ఆయన అభివర్ణించారు. భూ మాఫియా పేదలను ముందు పెట్టి హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని సిఎం రేవంత్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ భవిష్యత్‌కు గ్యారంటీ ఇచ్చే హైడ్రాకు ప్రజలు సహకరించాలని సిఎం రేవంత్ కోరారు. చెరువులు, కుంటలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను కచ్చితంగా కూల్చివేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. ఎన్ని విమర్శలు వచ్చినా హైడ్రాను కొనసాగిస్తామన్నారు. కూల్చివేతల వెనుక ఎలాంటి రాజకీయాలు లేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

# ఇచ్చిన హామీలన్నీ అమలు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహి స్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ అ?ధికారం చేపట్టిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. మహిళలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ఇప్పటివరకు 87.12 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. జిల్లాలో 1.10 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకొని రూ. 35.55 కోట్ల మేర లబ్ధి పొందినట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టిన ప్రభుత్వం, ప్రజా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పరిమితిని ఐదు లక్షల రూపాయల నుంచి రూ. 10 లక్షలకు పెంచిందన్నారు. ఈ పథకంలో కొత్తగా 163 చికిత్సలను చేర్చినట్లు తెలిపారు. జిల్లాలో 4,480 మంది పేదలు ఈ పథకం కింద ఉచితంగా వైద్యసేవలు పొందినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద వంట గ్యాస్‌ను రూ. 500లకే అందిస్తున్నామని తెలిపారు. దీని వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 42.90 లక్షల మందికి, జిల్లాలో 90,048 మందికి లబ్ధి చేకూరుతోందన్నారు. గృహజ్యోతి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 48.62 లక్షల కుటుంబాలు, జిల్లాలో 2.92 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతు న్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 4.50 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రుణమాఫీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 22.22 లక్షల మంది రైతులకు రూ.17,869 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 45,202 మంది రైతుల ఖాతాల్లో రూ.392.79 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల కోసం ఫసల్ భీమా యోజనను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్, విద్యా వ్యవస్థలో మార్పు కోసం తెలంగాణ విద్యా కమిషన్‌లను ఏర్పాటు చేసిందన్నారు. అంగన్‌వాడీలను ప్రీ ప్రైమరీ పాఠ శాలలుగా మార్చడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థు లకు ఇంటిగ్రేటేడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి చేతుల మీదుగా వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కలెక్టర్ బీఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాసరావు, ఆర్డీవో రాంచందర్, ఏవో వీరభద్రప్ప, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్మీ అధికారులమంటూ వాట్సాప్ కాల్

తనకు తెలిసిన ఒకరికి 7015591204 నుంచి వాట్సాప్ కాల్ చేసి ఇండియన్ ఆర్మీలో మేజర్ ర్యాంక్ అధికారినంటూ ఓ అజ్ఞాతవ్యక్తి పరిచయం చేసుకున్నాడని తెలిపారు. ఆ వ్యక్తి క్రెడిట్ కార్డు వివరాలు చెప్పాలంటూ అడిగారని, ఆ వ్యక్తిని సులువుగా నమ్మేందుకు ప్రధాని నరేంద్ర మోదీతో ఆర్మీ అధికారులు దిగిన ఫోటోను వాట్సాప్ డిపిగా పెట్టుకున్నాడని చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి వాట్సాప్ ఫోన్ కాల్స్ ఎక్కువగా వస్తున్నాయని, మోసపూరిత కాల్స్ కి స్పందించవద్దని ప్రజలకు అవగాహన కలిగేలా ట్వీట్ చేశారు.

# తల్లిదండ్రులు పెట్టిన పేరు.. అతిశి మార్లేనా సింగ్.. మరి అతిశిగా ఎందుకు మార్చుకున్నారు?



మరికొద్ది నెలల్లో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో అతిశి పెద్ద ఎత్తునే బాధ్యతలు నిర్వహించాల్సి ఉన్నది. ఆరు నెలలుగా కేజ్రీవాల్ జైల్లో ఉండటంతో ప్రభుత్వ విధానపర నిర్ణయాలు మూలనపడ్డాయి. దీంతో నిరంతరం క్యాబినెట్ సమావేశాలు నిర్వహిస్తూ కీలక ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతూ ఢిల్లీ ప్రగతిని ముందుకు నడిపించాల్సి ఉన్నది. ప్రత్యేకించి ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన, ఎలక్ట్రిక్ వాహనాల 2.0 పాలసీ తదితరాలు కీలకంగా ఉన్నాయి. అతిశి.. ఆప్ వ్యవస్థాపక సభ్యురాలు. పార్టీ విధానాల రూపకల్పనలో ఆమె కీలక పాత్ర పోషించారు. 2013 మ్యానిఫెస్టో తయారీ కమిటీలో కీలక సభ్యురాలిగా ఉన్నారు. రాజకీయాల్లోకి రాక ముందు ఆమె మధ్యప్రదేశ్‌లోని ఒక గ్రామంలో ఆర్గానిక్ వ్యవసాయం, ప్రగతిశీల విద్యపై కేంద్రీకరించారు. కొంతకాలం ఏపీలోని రుషికొండలోని ఒక పాఠశాలలో చరిత్ర,  ఇంగ్లిష్ బోధించారు. రాజకీయ నాయకురాలిగా ఆమె పరివర్తనలో ఇవి ప్రధాన భూమిక పోషించాయని పార్టీ నేత ఒకరు అన్నారు. 2013లోనే ఆప్‌లో చేరినా.. ఆమె రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగ సలహాదారుగా పనిచేశారు. 2019లో తూర్పు ఢిల్లీ నుంచి బీజేపీ అభ్యర్థి గౌతం గంభీర్‌పై పో టీ చేయడం ద్వారా ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చారు. అయితే.. ఆ ఎన్నికల్లో ఆమె ఓటమిపాలయ్యారు. 2020లో కల్కాజీ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. పార్టీ ముఖ్యనేతల్లో ఒకరైన మనీశ్ సిసోడియా అరెస్టయి, పార్టీ తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఆమెను కేజ్రీవాల్ రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఇది ఆమెకు రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం కల్పించింది. అనంతరం కేజ్రీవాల్ కూడా జైలుకు వెళ్లాల్సి రావడంతో దాదాపు ప్రభుత్వ బాధ్యతనంతా తానే మోయడమే కాదు.. ప్రత్యర్థి దాడుల నుంచి ప్రభుత్వాన్ని కాపాడుతూ వచ్చారు. ఢిల్లీ నీటి సంక్షోభం సమయం కావచ్చు.. పార్టీ రాజ్య సభ సభ్యురాలు స్వాతి మలివాల్ దాడి ఉదంతం కావచ్చు.. ఆమె రాజకీయ విమర్శలను గట్టిగా తిప్పికొట్టారు. ఢిల్లీ తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న సమయంలో హర్యానా నుంచి ఢిల్లీకి రావాల్సిన నీటి వాటా కోసం ఆమె నిరాహార దీక్షకు సైతం దిగారు. అతిశి ఢిల్లీ క్యాబినెట్‌లో కీలక మంత్రి మాత్రమే కాదు.. ఆప్ కీలక నేత కూడా. ఢిల్లీ విద్యారంగ విప్లవంలో అతిశి కీలక భాగస్వామిగా ఉన్నారు. ఢిల్లీలోని ప్రభుత్వ విద్యాసంస్థల రూపురేఖలనే మార్చివేయడంలో, సమాచార హక్కు చట్టం కింద స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఏర్పాటులో తన వంతు పాత్ర పోషించారు. 2022లో ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో మాట్లడిన అతిశి.. పట్టణ పరిపాలనలో ఢిల్లీ మోడల్‌ను అంతర్జాతీయ స్థాయిలో హైలైట్ చేశారు. ఆమె తల్లిదండ్రులు విజయ్ సింగ్, త్రిప్త వాహి.. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్లు. ఢిల్లీ యూనివర్సిటీ సెయింట్ స్టీఫెన్ కాలేజీలో చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందిన అతిశి.. ఆ ఏడాది బ్యాచ్‌లో టాపర్‌గా నిలిచారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలంలో విద్య, చరిత్రలో ఆమె పీజీలు చేశారు. ఇక ఆమె పేరు మార్చుకోవడం వెనుక ఆసక్తికర కథే ఉన్నది. వాస్తవానికి ఆమె తల్లిదండ్రులు పెట్టిన పేరు అతిశి మార్లేనా సింగ్. అయితే.. మార్ లేనా అనేది.. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తలు మార్క్స్, లెనిన్ పేర్లను తలపించేవిగా ఉంది. 2018 వరకూ మార్లేనా పేరు కొనసాగించుకున్నారు. కానీ.. తన పేరులో ఎలాంటి రాజకీయ ప్రస్తావనలు ఉండకూడదని భావించిన అతిశి.. అన్ని రికార్డుల్లో తన పేరును అతిశిగా అధికారికంగా మార్చుకున్నారు.

# జంక్ ఫుడ్ ఎంత ప్రమాదకరమంటే..



జంక్ ఫుడ్ అదే పనిగా తినడం వల్ల యువతుల్లో పాలిసిస్టిక్ ఓవరియాన్ సిండ్రోమ్ లక్షణాలు కనిపిస్తాయట.. దీనివల్ల చిన్న వయసులోనే పిల్లలు రజస్వల అవుతారు. సాధారణంగా జంక్ ఫుడ్ అంటే సమోసాలు, ఫిజ్జా, బర్గర్లే కాదు.. కార్న్ డెక్స్ ట్రినీ కూడా జంక్ ఫుడ్డే. దీని తయారీలో థిక్ నర్ అనే రసాయనం వినియోగిస్తారు. దీనిని వివిధ వస్తువులు అతికించేందుకు ఉపయోగించే గమ్ తయారీలో కూడా వాడుతుంటారు. ఇక మనలో చాలామంది లొట్టలు వేసుకొని తాగే మిల్క్ షేక్ లలో సుమారు 50కి పైగా రసాయనాలు కలుపుతుంటారు. అయితే అవన్నీ కూడా ఒక బకెట్ పెయింట్ తో సమానమని ఇటీవలి ఓ అధ్యయనంలో తేలింది. అంతేకాదు ఈ రసాయనాలు పురుషుల్లో లైంగిక వ్యవస్థపై ప్రభావం చూపించే అవకాశం ఉందట. అదేపనిగా మిల్క్ షేక్ తాగితే శుక్రకణాల ఉత్పత్తి తగ్గిపోతుందట. ఇక వీధులలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నూడిల్స్, ఇతర పదార్థాలు తినేవారు.. ప్రతి ఏడాది 12 వెంట్రుకలు కూడా తినేస్తున్నారట.. పైగా స్ట్రీట్ సెంటర్లలో నూడిల్స్ తయారు చేసేవారు ఏమాత్రం జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల తినేవారి ఆరోగ్యం పాడవుతోందట. మనలో చాలామందికి డోనట్స్ తినడం చాలా ఇష్టం. అయితే ఒక సింగిల్ డోనట్ తింటే శరీరానికి రోజు మొత్తానికి కావలసిన ట్రాన్స్ ఫ్యాట్ లభిస్తుంది. సాండ్విచ్ బ్రెడ్ లలో అజోడీ కార్బన్మయిడ్ అనే రసాయనం ఉంటుంది. ఇది క్యాన్సర్ వ్యాధికి కారణమవుతుందట. అయితే ఈ రసాయనాన్ని యోగా మ్యాట్ లు తయారు చేసేందుకు ఇంతకుమునుపు వాడే వారు.

ఆలస్యం అమృతం విషం అంటారు కదా.. జంక్ ఫుడ్ విషయంలో ఈ సామెతను 'విషం విషం విషం'.. అని మార్చి చదువుకోవాల్సి ఉంటుంది. మనలో చాలామందికి జంక్ ఫుడ్ తినడం అంటే విపరీతమైన ఇష్టం. దానివల్ల శక్తి రాదని తెలుసు. ఒంట్లోకి క్యాలరీలు వెళ్తాయని కూడా తెలుసు. కానీ అలాంటి ఫుడ్ తినకుండా ఉండలేరు. జంక్ ఫుడ్ వైపు కన్నెత్తి కూడా చూడొద్దని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ ఆ ఫుడ్ కనిపించగానే ఆ ఒట్టును తీసి గట్టుమీద పెట్టి.. పొట్టనిండా లాగించేస్తుంటారు. ఆలు చిప్స్, ఆలూ ఫ్రైస్, కేక్స్, నూడిల్స్, పిజ్జా, బర్గర్, సమోసా, నగేట్స్, పాస్తా.. వంటివి కనిపించగానే రెండవ మాటకు తావు లేకుండా అవలీలగా.. అత్యంత ఆబగా తినేస్తుంటారు. వాస్తవానికి అవి ఆరోగ్యానికి హాని చేస్తాయని తెలిసి కూడా నాలుకను కట్టేసుకోలేరు. ఈ పరిస్థితి కేవలం మనదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉంది. ఇలాంటి జంక్ ఫుడ్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉబకాయం అనేది పెరిగిపోతుంది.

# పీతలతో ప్రయోజనాలు ఎన్నో..



మాంసాహారంలో సీఫుడ్ టేస్ట్ టేస్ట్ కాస్త డిఫరెంట్ గా ఉంటుంది అని చెప్పడంలో సందేహం లేదు. సీఫుడ్స్‌లో చేపలు, రొయ్యలు, పీతలు ప్రధానమైనంగా ఉంటాయి. వీటిలో పీతలను చాలా మంది ఇష్టపడతారు కూడా. ఎప్పుడూ చికెన్, మటన్ తినేవారు అప్పుడప్పుడూ కొత్త టేస్ట్, ఫ్లేవర్ కోసం వీటని ఎంచుకుంటారు. అయితే వీటిని తినడం వల్ల ప్రయోజనాలు కూడా ఉంటాయి. అయితే ఈ పీతల్లో శరీరానికి అవసరమైన పోషకాలు కూడా చాలా ఉంటాయి. ఇవి వివిధ రకాల వ్యాధుల నుంచి కాపాడతాయ. అయితే చేపలు, రొయ్యలు మాత్రమే తినడం కాకుండా మీరు కూడా కాస్త మీ టేస్ట్ ను మార్చుకోండి. చేపలు, రొయ్యలతోటి కాస్త పీతలను కూడా చేర్చుకోండి. తినడం వరకు ఒకే మరి పీతల్లో ఉండే న్యూట్రియెంట్స్, వాటి హెల్త్ బెనిఫిట్స్ ఏంటి? ఎలాంటి ప్రయోజనాలను ఈ పీతలు అందిస్తాయి. తినడం వల్ల నిజంగానే ప్రయోజనాలు ఉన్నాయా లేదా అనే వివరాలు ఈ ఆర్టికల్ లో తెలుసుకుందాం. మరి ఆలస్యం ఎందుకు ఓసారి లుక్ వేసేయండి.మెదడు పనితీరు:వారానికి ఒకసారి అయినా వీటిని తినడం వల్ల మానసిక సమస్యలు, అల్జీమర్స్ వంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చు. ఎన్నో పరిశోధనలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. ఎందుకంటే సీఫుడ్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మానసిక సమస్యలకు కూడా పులిస్టాప్ పెడతాయి. మెదడు ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటాయి. అలాగే మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి పీతలు. ఎముకల బలోపేతం: ఎముకలు బలంగా ఉండటానికి కాల్షియం, ఫాస్ఫరస్ ఉపయోగపడతాయి. పీత మాంసంలో ఇవి పుష్కలంగా పుష్కలంగా ఉంటాయి. ఇక ఈ మూలకం కూడా ఉంటుంది. ఇది దంతాలు, ఎముకలను ఆరోగ్యంగా, బలంగా ఉంచుతుంది. గుండె ఆరోగ్యం: పీతల్లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యానికి మంచివి. ఇవి శరీరంలో ట్రైగ్లిజరైడ్స్‌ను నియంత్రిస్తాయి. ఫలితంగా రక్తం గడ్డకట్టే రిస్క్ తగ్గుతుంది, రక్తపోటు అదుపులోకి వస్తుంది. శరీరంలో కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ఫలితంగా భవిష్యత్‌లో గుండెపోటు, స్ట్రోక్స్ రిస్క్ తగ్గుతుంది. మొత్తంగా హృదయ స్పందన రేటు మెరుగుపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యం బాగుపడుతుంది. పోషకాలు: పీతల నుంచి సూక్ష్మ పోషకాలు, విటమిన్స్ అందుతాయి. వీటిలో కండరాల బలోపేతానికి అవసరమైన ప్రోటీన్ ఎక్కువగా లభిస్తుంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బి12, సెలీనియం వంటి న్యూట్రియెంట్స్ కూడా పొందవచ్చు. ఈ పోషకాలు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, వివిధ రకాల వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తాయి. సెలీనియం: ఇతర మాంసాలతో పోలిస్తే పీతల్లో సెలీనియం ఎక్కువగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉండే ఈ ఖనిజం, ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే సెల్ డ్యామేజ్ ప్రభావాలను తగ్గిస్తుంది. అలాగే శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. సెలీనియం థైరాయిడ్ పనితీరును మెరుగుపరుస్తుంది. అంతేకాదు మెటబాలిజాన్ని బ్యాలెన్స్ చేస్తుంది.

# తులసి ప్రయోజనాలు ఇవే..




హిందూమతంలో తులసి మొక్కకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ఈ మొక్కను దేవతగా కొలుస్తుంటారు. ప్రతి హిందూ కుటుంబంలో ఈ మొక్క కనిపిస్తుంటుంది. ఉదయం లేచి పూజలు కూడా చేస్తుంటారు. తులసిని పూజించడం సర్వసాధారణంగా చూస్తుంటాము. అయితే ప్రతి రోజు ఉదయం నీరు కూడా ఈ మొక్కకు పోస్తుంటారు భక్తులు. కానీ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సరే మొక్క కొన్ని సార్లు ఎండిపోతుంది. ఇక ఎండాకాలం మాత్రం చెప్పాల్సిన అవసరం లేదు. చాలా ఇంట్లో ఈ మొక్క ఎండిపోవడం గమనిస్తుంటాము. మరి ఇలా ఎందుకు జరుగుతుంది ఏంటి అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. అంతేకాదు తులసి మొక్కను ఎండిపోకుండా పచ్చగా ఉండేలా కూడా ఎలా చేయాలో ఓ సారి ఈ ఆర్టికల్ లో తెలుసుకుందాం. ఎండిన తులసికి జీవం పోసి పచ్చగా మార్చే హెూం రెమెడీస్ లను తెలుసుకొని ఆ జాగ్రత్తలు మీరు పాటిస్తే వెంటనే మీ మొక్క పచ్చగా మారుతుంది. తులసిని ఔషధ మొక్కగా పరిగణిస్తుంటారు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే కొన్ని టిప్స్ తులసి మొక్కకు కొత్త జీవితాన్ని ఇస్తాయి. ఇది కేవలం తులసికి మాత్రమే కాదు ప్రతి వంటకంలో ఉపయోగిస్తుంటారు. అదేంటో కాదు పసుపు. పసుపును సాధారణంగా అన్ని రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. కూరగాయల నుంచి పప్పు వరకు ఇలా చాలా వంటల్లో పసుపు ఉంటుంది. వంటకు రుచితో పాటు ఆరోగ్యాన్ని అందిస్తుంది పసుపు. ఇది కేవలం మనుషులకు, వంటలకు మాత్రమే కాదు మొక్కలకు కూడా ఉపయోగపడుతుందని మీకు తెలుసా? మొక్క ఎదుగుదలకు పసుపు చాలా సహాయం చేస్తుంది. మొక్క నేల ఎండిపోతుంటే, పసుపును కలపండి చాలు. మంచి ఫలితాలు ఉంటాయి. పసుపును నేలలో కలపడం వల్ల నేల సారవంతం అవుతుంది. ఎండిపోయిన తులసి మొక్కలకు పసుపు కలిపితే మళ్లీ మంచి ఆకులు వస్తాయి అంటున్నారు నిపుణులు. మొక్కలకు క్రిమి సంహారిణి గా పనిచేస్తుంది పసుపు. తులసి మొక్కలో పురుగులు ఉంటే పసుపు వేస్తే వెంటనే అవి చనిపోతాయి. వేసవి కాలంలో తులసి మొక్కలకు ఎక్కువగా చీమలు పడుతుంటాయి. కాబట్టి పసుపును ఉపయోగించడం వల్ల ఈ చీమలు కూడా పోతాయి. తులసి ఆకుల మీద పసుపు నీటిని పిచికారీ చేయాలి

. తులసి మూలాలో పసుపు పొడిని వేయండి. చీమలు పోవడం మాత్రమే కాదు మొక్క కూడా ఆరోగ్యంగా ఉంటుంది. రోజుకు 5 నుంచి 7 తులసి ఆకులను క్రమం తప్పకుండా తింటే కొన్ని రోజుల్లోనే మీరు మంచి ఫలితాలను చూస్తారు. శరీరంలో ఉన్న కొన్ని రుగ్మతలను తగ్గించడంతో పాటు కొన్ని వ్యాధులను రాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతుంది తులసి. చెడు కొవ్వును తగ్గిస్తుంది. అందుకే తులసిని ఆయుర్వేదంలో దివ్య ఔషధం గా పేర్కొంటారు.

# గోంగూర లాభాలు తెలిస్తే అవాక్కే..



జిగురును నీటిలో కలిపి తాగితే విరేచనాలు తగ్గుతాయి. పీరియడ్స్ సమయంలో మహిళలు కాళ్లు లాగడం, నడుం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. నీరసంగా ఉంటారు. ఇలాంటి సమయంలో గోంగూర తినడం వల్ల వారి శరీరానికి శక్తి లభిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచడంలో, విరిగిన ఎముకలు త్వరగా అతుకునేలా చేయడంలో గోంగూర ఉపయోగపడుతుంది. గోంగూరలో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుస్తుంది. అంతేకాదు, ఈ గోంగూరని తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. దీంతో డ్యామేజ్ అయిన హేయిర్ ఆరోగ్యంగా నిగనిగలాడుతుంది.

గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటిన్‌లు ఉన్నాయి.ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. మనకు రోజూవారీగా కావాల్సిన విటమిన్ సిలో 53 శాతం గోంగూరలో ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాబట్టి, వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే చాలా మంచిది.

గోంగూర పూలను దంచి అరకప్పు రసం చేసి దాన్ని వడకట్టి దానిలో అరకప్పు పాలు కలిపి ఉదయం, సాయంత్రం రెండుపూటలా తాగితే. కంటికి మంచి జరుగుతుంది. గోంగూర ఆకుల పేస్ట్‌ను తలకు పట్టించి కొంతసేపు అయ్యాక స్నానం చేయాలి. దీనివల్ల జుట్టు రాలడం, చుండ్రు సమస్య తగ్గుతుంది. గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. వారంలో మూడు, నాలుగు సార్లు తీసుకుంటే.. హైబీపిని పూర్తిగా కంట్రోల్ చేస్తుంది. దగ్గు, ఆయాసం, తుమ్ములతో బాధపడేవారికి గోంగూర ఉపశమనం కలిగిస్తుంది. ఈ సమస్యతో బాధపడేవారు గోంగూర తినడం వల్ల ఫలితం ఉంటుంది. గోంగూరలో ఉండే క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కంట్రోల్ చేస్తాయి. కాబట్టి, ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు. అంతే కాకుండా దీనిని పులిహోరలా చేసుకుని కూడా తినొచ్చు. గోంగూర నుంచి తీసిన

# డ్రై ఫ్రూట్స్‌ను పాలలో నానబెట్టి తినాలా?



అవుతాయి. ఇక దంత సమస్యలు జీర్ణం సంబంధ సమస్యలు ఉన్నవారు గట్టిగా ఉండే డ్రై ఫ్రూట్స్ నానబెట్టి తినడమే మంచిది అంటున్నారు నిపుణులు. డ్రై ఫ్రూట్స్ ను నీటిలో కానీ పాలలో కానీ రెండింటిలో సరే నానబెట్టి తినడం బెటర్ అంటున్నారు నిపుణులు. డ్రై ఫ్రూట్స్ ను నానబెట్టి తింటే ఇవి హైడ్రేట్ గా మారుతుంటాయి. అంతేకాదు సహజ రుచులు మరింత పెరుగుతాయి కూడా. నీటిలో తినడం ఒకటి అయితే పాలలో నానబెట్టి తినడం మరో విషయం. అయితే పాలలో అదనపు కేలరీలు ఉంటాయి. ఇందులో ఫ్యాట్ ఎక్కువ ఉంటుంది. పాలలో ఉండే కేలరీలు మీకు వద్దు అనుకుంటే మాత్రం మీరు నీటిలో నానబెట్టి తినాలి. లేదంటే వీటిని పాలలో నానబెట్టి తినడం మంచిది అంటున్నారు నిపుణులుడ్రై ఫ్రూట్స్ ను నీటిలో నానబెట్టడం వల్ల సహజ చక్కెరలు, ఫైబర్ కంటెంట్ కు అదనపు కేలరీలు లేదా కొవ్వులు యాడ్ కావట. కేలరీస్ డైట్ ఫాలో అయ్యేవారు, బరువు తగ్గాలి అనుకునేవారు ఈ పద్ధతిని ఉపయోగించడం చాలా మంచిది. డ్రై ఫ్రూట్స్ ను పాలలో నానబెడితే కూడా మంచి ఉపయోగాలు ఉంటాయి. వీటికి క్రీమ్ ప్రత్యేక ఆకృతిని అందిస్తుంది. రుచిని కూడా అందిస్తుంది. అందుకే కొన్ని వంటకాలలో వీటినే ఫాలో అవుతుంటారు. మరో విషయం ఏంటంటే.. పాలలో నానబెడితే డ్రై ఫ్రూట్స్ రుచి పెరగడమే కాల్షియం, విటమిన్ వంటి పోషకాలు కూడా మీకు లభిస్తాయి.డెయిరీ ప్రొడక్ట్స్ తినడం ఇష్టం లేకపోయినా లేదంటే మీరు డెయిరీ ప్రొడక్ట్స్ ను అసలు తినకున్నా సరే శరీరంలో ప్రోటీన్ కంటెంట్ పెంచుకోవాలి అంటే పాలలో డ్రై ఫ్రూట్స్ ను నానబెట్టి తినండి. దీని వల్ల మీకు మరింత ప్రయోజనాలు చేకూరుతాయి. ఇందులో లభించే కాల్షియం, ప్రోటీన్ ల వల్ల ఎముకల ఆరోగ్యానికి, కండరాల నిర్మాణానికి చాలా అవసరం.

డ్రై ఫ్రూట్స్ శరీరానికి చాలా మంచిది. ఒకసారి డ్రై ఫ్రూట్స్ తినడం అలవాటు అయితే ఎవరైనా సరే వాటికి ఫ్యాన్ అవ్వాల్సిందే. ఇక ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ఇతర సూక్ష్మ పోషకాలు కూడా ఎక్కువ ఉంటాయి. ఇవన్నీ ఉంటాయి కాబట్టి డ్రై ఫ్రూట్స్ ను ఎవరైనా తినడానికి ఇష్టపడతారు. టేస్ట్ తో పాటు పోషకాలు మరి ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ డ్రై ఫ్రూట్స్ తో బోలెడు ప్రయోజనాలు ఉంటాయండోయ్. అయితే కొందరు వీటిని నానబెట్టి తింటే మరికొందరు అలాగే పచ్చిగా తింటారు. కానీ వీటిని నానబెట్టి తింటే మాత్రం త్వరగా జీర్ణం అవుతాయి. నానబెట్టి తినడం వల్ల డ్రై ఫ్రూట్స్ లోని పోషకాలను శరీరం త్వరగా గ్రహిస్తుంటుంది. మరి ఈ డ్రై ఫ్రూట్స్ ను నీళ్లలో నానబెట్టి తినాలా? లేదా పాలలో తినాలా అనే విషయం ఇప్పుడు క్లారిటీగా తెలుసుకుందాం. డ్రై ఫ్రూట్స్ నానబెట్టి తింటే ఇవి కాస్త పెద్దగా మారుతాయి. అదేనండి ఉబ్బడం అంటారు కదా. విత్తనాలు, మొలకలు ఏవైనా సరే నానబెట్టడం వల్ల అవి కాస్త ఉబ్బుతాయి. ఇక ఇవి మృదువుగా మారి , సులభంగా నమలడానికి వీలుగా ఉంటుంది. వీటిని సలాడ్స్, డెజర్ట్ వంటి ఫుడ్ ఐటమ్స్ లో సులభంగా యాడ్ చేసుకోవచ్చు. ఇలా తినడం వల్ల పోషకాలన్నీ శరీరానికి యూజ్

# బ్రెయిన్ పాదరసంలా పని చేయాలా?

డెజర్ట్‌లలో పంచదార కలపడం కంటే, చాలా మంది ఖర్జూరాలను కలిపి తీసుకుంటూ ఉంటారు. దీనిలోని తీపి రుచి కారణంగా చక్కెరకు ప్రత్యామ్నాయంగా వినియోగించుకోవచ్చు. ఖర్జూరాన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.ఖర్జూరాన్ని ఉదయాన్నే తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. అయితే వీటిని నీటిలో నానబెట్టి తీసుకోవడం వల్ల ఆరోగ్యంతోపాటు ఫిట్‌గా ఉండవచ్చు. ఖర్జూరంలో ఫైబర్, విటమిన్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శారీరక అలసటను తొలగిస్తుంది. అవసరమైన శక్తిని అందిస్తుంది. నానబెట్టిన



ఖర్జూరం తినడం వల్ల ఈ ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి.నానబెట్టిన ఖర్జూరం తేలికగా జీర్ణమవుతుంది. అలాగే ఖర్జూరంలోని విటమిన్లు, మినరల్స్ మరింత చురుగ్గా మారతాయి.

శరీరానికి ఇన్ఫ్లమేటరీ ప్రయోజనాలను అందిస్తుంది. ఖర్జూరంలో కాల్షియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఇవి ఎముకల దృఢత్వానికి తోడ్పడతాయి. కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులను నివారించడానికి ప్రతిరోజూ ఉదయం నానబెట్టిన ఖర్జూరం తినడం అలవాటు చేసుకోవాలి. బ్రెయిన్ ఆరోగ్యంగా ఉండాలంటే నానబెట్టిన ఖర్జూరాలు తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. మెదడు పనితీరును మెరుగుపరచడానికి ఖర్జూరాలు ఉపయోగపడతాయి. ఖర్జూరాలలో విటమిన్ బి6, మాంగనీస్ ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నానబెట్టిన ఖర్జూరాలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వీటిల్లోని పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్త నాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. నానబెట్టిన ఖర్జూరాలను క్రమం తప్పకుండా తినడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారించవచ్చు.

ఖర్జూరాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడతాయి. నానబెట్టిన ఖర్జూరం తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి వర్షాకాలంలో వ్యాధుల నుంచి కాపాడుతుంది.